క్లుప్తంగా

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

ఇచ్ఛాపురం రూరల్: కేదారిపురం గ్రామ సచివాలయం పరిధిలో పాఠశాల వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కొళిగాం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వై.కల్యాణి ఒక ప్రకటనలో తెలిపారు.
మందస:కొత్తపలి సచివాలయం పరిధిలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, సర్పంచ్ సేనాపతి దివ్య తెలిపారు.
కాశీబుగ్గ: స్థానిక కోవెలవీధి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో న్యూకాలనీ, పెంటవీధి, పూజారి వీధి సచివాలయాల పరిధిలోని ప్రజలకు వైద్య శిబిరం నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ తెలిపారు.
సోంపేట: పాత్రకొండ పాఠశాల ఆవరణలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కొర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీవందిత తెలిపారు.

హక్కుల అణచివేత తగదు

పలాస: ప్రజల హక్కుల కోసం గొంతి విప్పి మాట్లాడుతున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని ఎన్ఐఏ చేపడుతున్న దాడులను తక్షణమే ఆపాలని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కాశీబుగ్గలోని న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్ఐఏ పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వంకల మాధవరావు, జుత్తు వీరాస్వామి, బైరి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌కు సత్కారం


చిన్నారావును సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సహకార సంఘం చైర్మన్‌గా నియమితులైన రాపాక చిన్నారావు యాదవ్‌ను శుక్రవారం గొల్లమాకన్నపల్లిలో పలాస నియోజకవర్గ రైతాంగ సమస్యల సాధన కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మామిడి మాధవరావు, సభ్యులు ముడిమించి ముకుందరావు, డొక్కరి వీరాస్వామి, అందాల కోటేశ్వరరావు, బంగారి కృష్ణారావు, మాకన్నపల్లి పంచాయతీ సర్పంచ్ సైని దేశయ్య, ఎంపీటీసీ సభ్యుడు కోరాడ ధనరాజు, డి.వీరాస్వామి, కోరాడ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత


అవగాహన కల్పిస్తున్న అటవీ శాఖాధికారులు

వజ్రపుకొత్తూరు రూరల్: వన్యప్రాణుల పరిరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అటవీ శాఖాధికారులు రాము, మురళీకృష్ణ నాయుడు అన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా బాతుపురంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎలుగు కనిపించినపుడు కవ్వింపు చర్యలకు పాల్పడకూదన్నారు. మావవాళి చేసిన తప్పిదాల వల్లే వన్యప్రాణులు జనవాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తిని లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు వైద్యపరీక్షలు


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ డిపో పరిధిలోని ఉద్యోగులు, సిబ్బందికి శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. జెమ్స్ వైద్యులు వచ్చి 180 మందికి వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రోణంకి సీతారాంనాయుడు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చిన్నారావు, బొడ్డాపు చిన్నారావు, ఇచ్ఛాపురం ప్రదీప్, రాపాక తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు రాజపురం విద్యార్థులు


ఎంపికైన బాలికలతో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు

కవిటి: కడప జిల్లా మైదుకూరులో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాజపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని అండర్–17 విభాగంలో దుంగ యమున ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు తెలిపారు. కబడ్డీ, ఖోఖో తదితర పోటీలకు వైష్ణవి, జయంతి, యాస్మి, కల్పన, అనూష, వెన్నెల తదితరులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు వ్యాయామ శిక్షకుడు నేతాజీని ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, సిబ్బంది అభినందించారు.


టెక్కలి: గ్రామసచివాలయం–2లో మందులు అందజేస్తున్న సమన్వయకర్త వాణి, మాజీ కేంద్రమంత్రి కృపారాణి, ఎంపీపీ సరోజనమ్మ, హైందవి


ఇచ్ఛాపురం రూరల్: కొఠారీలో వైద్య పరీక్షలపై ఆరా తీస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు


టెక్కలి: వైద్య సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, సర్పంచ్ సుజాత, నాయకులు మంజు తదితరులు

ఆరోగ్యానికి శ్రీరామరక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. అన్ని రకాల వైద్యులు ఒకేచోట లభిస్తుండటం, ఖరీదైన మందులు ఉచితంగా అందుతుండటంతో చిన్నాపెద్ద తేడాలేకుండా ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యసిబ్బంది పాల్గొంటున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సంతబొమ్మాళి: ఇజ్జువరంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న దువ్వాడ వాణి


వజ్రపుకొత్తూరు రూరల్: చినవంకలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కోటబొమ్మాళి: పెద్దబమ్మిడిలో జరిగిన వైద్య శిబిరంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు


పలాస: లొద్దబద్రలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం


నందిగాం: దిమ్మిడిజోలలో బీపీ చెక్ చేయించుకుంటున్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


కంచిలి: దొలగోవిందపురం వైద్యశిబిరంలో రోగుల తాకిడి


మందస: మందస సచివాలయం–3 పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరం


సోంపేట: బారువలో వైద్య శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

షెడ్యూల్ మేరకే 'సివిల్ రైట్స్ డే'

టెక్కలి: ఎస్సీ, ఎస్టీల రక్షణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం జరగాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్ స్పష్టం చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం డివిజన్ స్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ (డీవీఎంసీ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో కచ్చితంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని తహసీల్దార్లకు ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనంతరం పలువురు డీవీఎంసీ సభ్యులు సమస్యలు విన్నవించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో స్టేషన్ బెయిల్ వల్ల అట్రాసిటీ చట్టం నిర్వీర్యంగా మారుతోందని, దీనిపై గట్టి ఆదేశాలు ఇవ్వాలని డీవీఎంసీ సభ్యుడు బోకర నారాయణరావు కోరారు. టెక్కలి అంబేడ్కర్ భవన్ వద్ద రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, పోలీసులు గస్తీ పెంచాలని బెలమర ప్రభాకర్‌రావు కోరారు. సమావేశంలో చల్లా రామారావు, గేదెల రమణమూ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్

సోంపేట ఉప సర్పంచ్‌గా తులసి

సోంపేట: మేజర్ పంచాయతీ సోంపేట ఉపసర్పంచ్‌గా పొందూరు తులసి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన సమయంలో ఉప సర్పంచ్ రెండున్నరేళ్లు ఇద్దరికి కేటాయించారు. ఇప్పటి వరకు ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లా వెంకటరమణ స్వచ్ఛందంగా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సర్పంచ్ నగిరి ప్రభావతి పంచాయతీ సమావేశం నిర్వహించారు. తులసిని ఉపసర్పంచ్‌గా పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. తులసిని చీపురపల్లి నియోజకవర్గ పరిశీలకులు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ నగిరి ప్రభావతి తదితరులు అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఈవో వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఉపసర్పంచ్ దంపతులను అభినందిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

క్విజ్ పోటీ విజేతలకు అభినందనలు

పలాస: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ వర్సిటీలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లోబ్రాహ్మణతర్లా జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు వై.మౌనిక, ఎస్.ప్రణీత్‌సాయి, బి.హేమంత్‌లు విజేతలుగా నిలిచారు. వీరిని హెచ్‌ఎం కె.వైకుంఠరావు, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

సంతబొమ్మాళి: నౌపడ–2 సచివాలయ పరిధిలోని ఇజ్జువరంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పరిశీలించారు. ఇరుకు ప్రదేశంలో శిబిరం ఏర్పాటు చేయడంతో మందుల పంపిణీ, పరీక్షలు చేయించుకునేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్, ఎంపీడీఓ ప్రేమలీల, సర్పంచ్ బొడ్డేపల్లి లావణ్య, పంచాయతీ కార్యదర్శులు, నౌపడ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

వైఎస్సార్ చేయూతతో జీవనోపాధులు పెంపు

మందస: వైఎస్సార్ చేయూతతో జీవనోపాధులు పెంపొందించుకుని, ఆయా కుటుంబాలు ఆర్థిక సుస్థిరత సాధించారని సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గొడబ ప్రసాదరావు అన్నారు. సొండిపూడి, బాలాజీపురం, గోవిందపురం తదితర గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్ చేయూత అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత పథకం ద్వారా నాలుగు విడతల్లో ఒక్కొక్కరికీ రూ.75వేలు జమ చేసినట్లు తెలిపారు. మందస మండలంలో 6317 మంది సభ్యులకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో వీఓఏలు కుసుమ, వీఓ అధ్యక్షురాలు మీనా తదితరులు పాల్గొన్నారు.


సొండిపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి


నిరసన తెలుపుతున్న బెంతొ ఒరియా కులస్తులు

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలో బెంతొ ఒరియా కులస్తులకు ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల 15 మంది విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు జారీ చేశారని, తిరిగి వాటిని ఇచ్చేయమని రెవెన్యూ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా పాలిసెట్, లాసెట్, ఎంసెట్, వంటి పరీక్షలకు అర్హత పొందలేకపోతున్నారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు మంజూరు చేయకపోతే నియోజకవర్గంలో ఉన్న 25వేల మంది బెంతోఒరియా కులస్తులు రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బెంతోఒరియా కుల ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేగేట్ వద్ద ట్రాఫిక్‌జాం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ రైల్వే గేట్ వద్ద శుక్రవారం ఉదయం ఇరువైపులా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. రైలు పట్టాలపై ఓ ప్రైవేటు బస్సు మొరాయించడంతో ఇరువైపులా వాహనాలు బారులుతీరాయి.

పోషణ కిట్లు పంపిణీ

కోటబొమ్మాళి: మేజర్ పంచాయతీలోని ప్రకాష్‌నగర్‌కాలనీ–1,2 అంగన్‌వాడీ కేంద్రాల్లో జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ కాళ్ల సంజీవరావు చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యప్రియ, కార్యకర్తలు లక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

కాశీబుగ్గ: మంత్రి సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డులో ఇంటింటా సర్వే పూర్తయ్యిందని వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొంచాడ రాజాశ్రీకాంత్ అన్నారు. తిలక్‌నగర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిన్న సమస్యలు స్థానికంగా పరిష్కరించి, పెద్ద సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కోదండరామయ్య, జయమ్మ, బూత్ కన్వీనర్ జామి రవికుమార్, శక్తి కో–ఆర్డినేటర్ రానా భారతి, మెప్మా ఆర్పీ టొంప ధనలక్ష్మి, కార్తిక్, సురేష్‌కుమార్, కాళీ, హారతి, భగవతి, గోవిందు, సంతోష్, రమేష్‌కుమార్, సతీష్ కుమార్, పట్నాయక్ తేజ్, సరిత, జీవన్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని విద్యావాహిణి కళాశాలలో శుక్రవారం ఫెస్ట్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాతో చేయూత


చెక్ అందజేస్తున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: వైఎస్సార్ బీమా పేదలకు చేయూతగా నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురుషోత్తపురానికి చెందిన కాతిల మోహన్‌రావు రోడ్డు ప్రమాదంలో చేతిని కోల్పోవడంతో బీమాలో భాగంగా రూ.5లక్షల చెక్ మంజూరు కావడంతో శుక్రవారం అందజేశారు. వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, వైఎస్సార్ సీపీ నేతలు సీహెచ్ తిరుపతి, కె.రామ్మూర్తి, కేశవరావు, రత్నాల ఢిల్లీ, సీహెచ్ కృష్ణ, గిరి, జగన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

కాశీబుగ్గ: విద్యార్థులు ఎంత ఇష్టంగా చదివితే అంత ఉన్నత స్థాయికి వెళతారని రాష్ట్ర పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ విద్యారంగానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అనంతరం ఇంటర్మీడియెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన బైపీసీ విద్యార్థిని సవర నిహారికను సత్కరించారు. అనంతరం అధ్యాపకులు రూ.6500 నగదు ప్రోత్సాహకం అందజేయగా, ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ.15వేల క్యాష్‌ప్రైజ్‌ను నిహారిక అందుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, వార్డు ఇన్‌చార్జి తూముల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, డీవీఓ, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, హనుమంతు రామ్మోహన్‌దొర, వాసుదేవరావు, శ్రీను, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


స్టేట్ సెకెండ్ ర్యాంకర్ సవర నిహారికను సత్కరించిన మంత్రి అప్పలరాజు

గ్రామాభివృద్ధికి పెద్దపీట

కంచిలి: జగనన్న పరిపాలనలో గ్రామాభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కత్తివరంలో రూ.10లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న సామాజిక భవన పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పార్టీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు, స్థానిక నేతలు దుర్గాసి ధర్మారావు, పొందూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

ఉద్యానపంటల అభివృద్ధికి కృషి

మందస: రాష్ట్ర ప్రభుత్వం చొరవతోనే ఉద్యానవన పంటల అభివృద్ధి జరుగుతోందని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు సభ్యుడు బత్తిని లక్ష్మణ్, డీసీసీబీ ఫీల్డ్ అధికారి పోలాకి మన్మధరావు అన్నారు. గిరిజన ప్రాంతమైన సాబకోట పంచాయతీ భావనాపురంలో శుక్రవారం ఉద్యానం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో అభివృద్ధి పథకాలు రైతులకు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీఈఓలు ప్రియాంక, శంకరరావు, డైరెక్టర్లు బతకల వెంకటరావు, జుత్తు కృష్ణమూర్తి, దున్న మల్లీశ్వరి, గుంటు రామారావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బత్తిని లక్ష్మణ్

మహిళల్ని కించపరిస్తే సహించేది లేదు

టెక్కలి: రాజకీయంగా ఎదుగుతున్న మహిళల్ని మానసికంగా కించపరిచేలా టీడీపీ నాయకులు వ్యవహరిస్తే సహించేది లేదని, మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత బండారు సత్యనారాయణను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు డిమాండ్ చేశారు. శుక్రవారం టెక్కలిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. గత టీడీపీ పాలనలో మహిళలు, మహిళా అధికారులపై దాడులు జరిగాయని గుర్తు చేశారు. ప్రస్తుత పాలనలో మహిళ రక్షణ చట్టాలను మరింత పటిష్టం చేశారని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు జైలు పాలయ్యారని, ఆయన తనయుడు లోకేష్ ఏకాకిగా మారారని, ఇదే తరుణంలో ప్యాకేజీ స్టార్‌కు టీడీపీని తాకట్టుపెట్టేశారని విమర్శించారు. సమావేశంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత, ఎంపీటీసీ లు పీతల హేమలత, బి.సంధ్యారాణి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చింతాడ మంజు, సర్పంచ్ సుజాత తదితరులు

సేవలతోనే గుర్తింపు

వజ్రపుకొత్తూరు రూరల్: సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయని పీఎంసీ చైర్మన్ తిత్రి రజిని, ఎంఈఓ రమణమూర్తి అన్నారు. మెట్టూరు హైస్కూల్ నుంచి బదిలీ అయిన హెచ్‌ఎం ఎం.దామోదరరావు, ఉపాధ్యాయులు బి.వి.రమణమూర్తి, మోహన్‌రావు, ఇంద్రాణి, లావణ్య, రజినీకాంత్, దీవెనకుమారి, తాతారావులకు శుక్రవారం అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం టి.గోవిందరావు, సంఘ అధ్యక్షుడు పుక్కల్ల వాసు, ప్రకాశ్, దుర్యోధన పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

డొంకూరులో రచ్చబండ


ఇచ్ఛాపురం మండలం డొంకూరులో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఆధ్వర్యంలో శుక్రవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.
- ఇచ్ఛాపురం రూరల్